
నవతెలంగాణ

# రంగనాథన్ స్ఫూర్తి కొనసాగించాలి : ప్రిన్సిపాల్

**• కిట్స్ కళాశాలలో 126వ జయంతి ఉత్సవాలు**

**నవతెలంగాణ -హసన్‌పర్తి**

గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ స్ఫూర్తిని కొనసాగించాలని కిట్స్ ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి కోరారు. ఆ కళాశాలలో ఎస్ఆర్ రంగనాథన్ 126వ జయంతి ఉత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశంలో గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి రంగనాథన్ చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు. రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రంలోనే కాకుండా గణితంలోనూ మేథావి అని చెప్పారు. రంగనాథన్ గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1957లో పద్మశ్రీ అవార్డును ప్రదానం చేసిందని గుర్తు చేశారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నూతన సమాచారాన్ని, విజ్ఞానాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో లైబ్రరీ శాస్త్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. రంగనాథన్ కృషి ఫలితంగానే గ్రంథపాలకులకు అధ్యాపకులతో సమానంగా గుర్తింపు లభించిందని చెప్పారు. గ్రంథపాలకులు లైబ్రరీలో విద్యార్థులకు కావాల్సిన వనరులను అందించడంలో కృషి చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కళాశాలతోపాటు గ్రంథపాలకుల పాత్ర ప్రధానమన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విజ్ఞాన వనరులను అందుబాటులో ఉంచాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్ గ్రంథాలయాల్లో తీర్చిదిద్దబడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రమేష్‌రెడ్డి, లైబ్రరీ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, లైబ్రేరియన్ ఇంద్రసేనారెడ్డి, నిరంజన్, సతీష్, అరుణ్‌కుమార్, సుమలత, రాజు, పీఆర్‌వో ప్రభాకరాచారి, తదితరులు పాల్గొన్నారు.



రంగనాథన్‌కు నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, ఇతరులు

# విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు

## కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి

**భీమారం, ఆగస్టు12:** విజ్ఞాన భాండాగారాలు గంథ్రాలయాలని కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ 126వ జయంతిని పురస్కరించుకొని అదివారం ఆ న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక విజ్ఞానానికి అనుగుణంగా కిట్స్ కాలేజీలో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశామన్నారు. లైబ్రరీలో జాతీయ, అంతర్జాతీయ పరిశోధన గ్రంథాలు, ఈ-జర్నల్స్, ఈ-బుక్స్ సాంకేతిక రంగానికి చెందిన అన్ని రకాల గ్రంథాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు రమేశ్‌రెడ్డి, కాలేజీ లైబ్రేరియన్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, వీరారెడ్డి, గ్రంథాలయ సిబ్బంది నిరంజన్, సతీశ్, అరుణ్‌కుమార్, రాజు, సుమలత, సుధాకర్ పాల్గొన్నారు.

### *'గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి'*

**హన్మకొండ, నమస్తేతెలంగాణ:** గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కాకతీయ విశ్వవిద్యాలయం గ్రంథాలయ ఇన్‌చార్జి డాక్టర్ సుజాత అన్నారు. గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ రంగనాథన్ 126వ జయంతిని పురస్కరించుకొని కేయూ గ్రంథాలయంలోఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత వేశంలో గ్రంథాలయాల అభివృద్ధికి పద్మశ్రీ రంగనాథన్ ఎనలేని కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ఆచార్య కనకరత్నం, ప్రభాకర్, వెంకటనర్సయ్య, కేశవరావు, ఇందిర, సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ నిర్వాహకులు



కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, తదితరులు

Mon, 13 August 2018
epaper.ntnews.com/c/31188560

## కిట్స్ ఇంజనీరింగ్ కాలేజిలో..

**భీమారం, ఆగస్టు 12 :** గ్రేటర్ పరిధిలోని ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షియాలి రామామృత రంగనాథన్ 126వ జయంతిని పురస్కరించుకుని కిట్స్ గ్రంథాలయంలో నివాళులర్పించారు. అనంతరం కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి లైబ్రేరియన్ రంగనాథన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న కిట్స్ సిబ్బంది

నూతన విధానాలతో చదువులకు కావాల్సిన సమాచారం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పుస్తకాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి.రమేశ్, లైబ్రేరియన్ డాక్టర్ కె.ఇంద్రసేనారెడ్డి, ఎం.వీరారెడ్డి, సతీష్, సుమలత, సుధాకర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 13 August 2018
epaper.andhrajyothy.com/c/31188424

# కిట్స్‌లో జాతీయ గ్రంధపాలకుల దినోత్సవ వేడుకలు

హసన్‌పర్తి, అగష్టు 12, ప్రభాతవార్త

నగరంలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో షియాలి రామామృత రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరి ంచుకొని జాతీయ గ్రంధపాలకుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని గ్రంధాలయంలో జరిగిన ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అశోక్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు.మొదటగా ఎస్.అర్. రంగనాథన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రంగనాథన్‌ను అధర్శంగా తీసుకొని, ప్రతి లైబ్రేరియన్ నూతన విధానాలతో చదువరులకు కావలసిన సమాచారం,భవిష్యత్‌లో అవసరాలనుదృష్టిలో ఉంచుకొనిపుస్తకాలు, పత్రికలు, ఉధ్యోగ సమాచారానికి సంబందించిన సేవలను అ ందించాలని అన్నారు. రంగనాథన్ గ్రంధాలయ శాస్త్రనికి చేసిన సేవాలను గుర్తించిన భారతప్రభుత్వం అయనను భారత గ్రంధాలయ శాస్త్ర పితామహుడిగా కొనియాడి 1957లో పధ్మశ్రీ పురాస్కరంతో సత్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. కళాశాల డీన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విధ్యవ్యవస్దలో గ్రంధాలయుల ప్రాముఖ్యతను భారతధేశంలో గ్రంధాలయా వృత్తి దారుల హోధాను అధ్యాపకులతో సమానంగా చేయడంలో రంగనాథన్ కృషి అధ్వితియమని అన్నారు. సమాజంలో విధ్యార్దినిని ఉత్తమ పౌరునిగా తీర్చేందుకు, విధ్యార్దుల్లో ప్రయోగశీలత, వృత్తి నిపుణత పెంచేందుకు గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్. కె.ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతు గ్రంధాలయ చట్టాల రూప శిల్పి, గ్రంధాలయ శాస్త్రంలో నూతన విధానాలను ప్రవేశపెట్టి గ్రంధాలయ శాస్త్రాన్ని ఒక వృత్తివిధ్య కోర్సుగా గుర్తింపు తెచ్చిన మహానీయుడని అన్నారు. రంగనాథన్ తన జీవితాన్ని మొత్తం గ్రంధాలయ శాస్త్ర అభివృద్దికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గ్రంధాలయ సిబ్బంది విధ్యార్దుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించి, వారి అభివృద్దికి తోడ్పడాలని లైబ్రేరి కమిటీ చైర్మన్ యం. వీరారెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో గ్రంధాలయ సబ్బంది యం. నిరంజన్, సతీష్, అరుణ్‌కుమార్, సుమలత, టి.రాజు, సుదాకర్, విద్యార్దులు పాల్గొన్నారు.

